జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 2 జూన్ 2026 పేజీలు : 14




## క్రీడలతో మానసిక ఉల్లాసం

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

**ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం**



**భువనగిరి, జూన్ 1(ప్రజా జ్యోతి న్యూస్):**

జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పూర్తిచేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. సోమ వారం కలెక్టరేట్ ఆవరణలో...మిగతా 2లో

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 01(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా ముగించాలని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం నాగారం మండలం ఫణిగిరి ఐకెపి సెంటర్ ను తనిఖీ చేశారు.ఈ సెంటర్లో మొత్తం 1571 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని, ఇందులో ఇప్పటి వరకు 1488 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని,మిగిలిన ధాన్యాన్ని రెండు మూడు రోజుల్లో పూర్తి చేస్తామని మండల ఏపీఎం వెంకట రెడ్డి మంత్రికి వివరించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ నాగారం మండలంలోని మహిళలకు మహిళా శక్తి పథకం కింద పెట్రోల్ బంకులు,...మిగతా 2లో






## తహసీల్దార్ కార్యాలయం ముందు ఎంసీపీఐయు ధర్నా

**మిర్యాలగూడ,జూన్ 01,( ప్రజాజ్యోతి ):**

ఎంసీపీఐయు కేంద్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్ పి.శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య, ...మిగతా 2లో

## యువతకు ఉద్యోగ అవకాశాల కోసం సాంకేతిక నైపుణ్యాలు అవసరం

**భువనగిరిలో ఏఐ, ఇంటర్వ్యూ స్కిల్స్ ఉచిత శిక్షణా శిబిరం ప్రారంభం**




## మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌గా నర్రా శ్రీజ బాధ్యతల స్వీకరణ

**మిర్యాలగూడ,జూన్ 01,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మున్సిపల్ కమీషనర్ గా నర్రా శ్రీజ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు కమీషనర్ గా ఉన్న జి. శ్రీనివాస్ సైబరాబాద్ కమీషనరేట్ కు బదిలీ కాగా గ్రూపు ఒన్ లో ఎంపికైన శ్రీజ మొదటిసారిమిర్యాలగూడ మునిసిపాలిటీ కి కమీషనర్ గా నియమితులయ్యారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలానికి చెందిన ఆమె బాధ్యతలు చేపట్టడం విశేషం. బాధ్యతలు చేపట్టిన ఆమెకు జి.శ్రీనివాస్ పుష్పగుచ్చం అందజేసి ఛార్జ్ అప్పగించారు. ఆమెను మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి, డిఇఇ వెంకన్న, టిపిఎస్ అంజయ్య లు పుష్పగుచ్చం అందజేసి శాలువాతోసన్మానించారు. ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతానని ఆమె అన్నారు.



# యువతకు ఉద్యోగ అవకాశాల కోసం సాంకేతిక నైపుణ్యాలు అవసరం

## భువనగిరిలో ఏఐ, ఇంటర్వ్యూ స్కిల్స్ ఉచిత శిక్షణా శిబిరం ప్రారంభం





భువనగిరి జూన్ 1(ప్రజాజ్యోతి న్యూస్):

ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, వృత్తి పరమైన శిక్షణ ఎంతో అవసరమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం (టీం సొసైటీ), మ్యాజిక్ బస్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహిస్తున్న ఉచిత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ), ఇంటర్వ్యూ స్కిల్స్ శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం భువనగిరిలో ప్రారంభించారు. 12 రోజులపాటు సాగే ఈ శిక్షణా శిబిరాన్ని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఆధునిక ప్రపంచంలో ఏ ఐ, చాట్‌జీపీటీ వంటి సాంకేతికతలపై అవగాహన పెంచుకోవడం ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని ఇంటర్వ్యూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతకు సమాన అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం యువత సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించడం, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలను నాణ్యంగా నిర్వహించి ఎక్కువ మంది యువతకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీవాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ, జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితి, ఆర్డీవో కృష్ణారెడ్డి, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

నాంపల్లి, జూన్ 01(ప్రజాజ్యోతి): క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, ఒత్తిడి నుంచి ఉపశమనాన్ని కలిగిస్తాయని చిట్టంపహాడ్ గ్రామ సర్పంచ్ కోరే దేవేంద్ర సైదులు అన్నారు. మండలంలోని చిట్టాంపహాడ్ గ్రామములో గత మూడు రోజుల నుండి ప్రీమియర్ లీగ్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా ఆదివారం క్రీడలు ముగిసాయి. ఈ టోర్నమెంట్లో చిట్టెంపహాడు గ్రామ క్రీడాకారులకు ప్రథమ బహుమతి రూ. 15 వేలు, షీల్డ్ ను గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతి రూ. 10 వేలు షీల్డ్ ను పెద్దాపురం గ్రామ క్రీడాకారులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అమరవాధి యాదయ్య, బుషిపాక ఏడు కొండల్, కోరే సాయిరాం, యాదయ్య, ఈద శేఖర్, రమేష్, కోరే రవి రాములు, బాలకృష్ణ, రాజు, సత్యనారాయణ, అంబేద్కర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

## ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

జరగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కోసం చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వేడుకలు నిర్వహించే ప్రాంగణం, జెండా ఆవిష్కరణ స్థలం, పోలీస్ పరేడ్ గ్రౌండ్, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాలు, మీడియా పాయింట్ తదితర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అంజిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముందు ఎంసీపీఐయు ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ ఎంసీపీఐయు జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడుతూ సామాన్య ప్రజలపై భారీ ఆర్థిక భారాన్ని మోపి చమురు కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే పెట్రోల్ డీజిల్ సహాయం వాయువు, ఎరువుల ధరల పెంపును ఉపసంహరించుకోవాలని అన్నారు నిరుద్యోగం మరియు ద్రవ్యోల్బణన్నీ నియంత్రించాలని నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందించాలని పేదవారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు అమెరికా ప్రతిపాదన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద నుండి వ్యవసాయ ఉత్పత్తుల పాడి ఉత్పత్తులు పండ్లు మరియు కూరగాయలను మినహాయించాలని కనీస మద్దతు ధర ఎంఎస్పీకు చట్టబద్ధ హోదా కల్పించాలని, డాక్టర్ స్వామినాథన్ ఫార్ములా సీ 2 ప్లస్ శాతం ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేసేలా హామీ ఇస్తూ పండ్లు, కూరగాయలతో సహా అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతులను ప్రకటించాలన్నారు కనీసం మద్దతు ధర కంటే తక్కువ చేసే ఏ కొనుగోలు నైనా శిక్షార్హమైన నేరంగా పరిగణించాలన్నారు వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ సీఏ, సీపీలను చట్టబద్ద సంస్థగా మార్చాలన్నారు కార్మికులకు రైతులు 60 ఏండ్లు నిండిన తర్వాత నెలకు 20,000 చొప్పున ఇచ్చి సామాజిక భద్రత కల్పించాలన్నారు. రాజ్యాంగ ప్రాథమిక హక్కులను పరిరక్షించి, రాజకీయ లబ్ధి కోసం ఈడి, సిబిఐ, ఇతర సంస్థలనుదుర్వినియోగం చేయడాన్నిఅరికట్టాలన్నారు. నీట్ పేపర్ లీక్, సీబీఎస్సీ మూల్యాంకన కుంభకోణాలపై సంబంధిత మంత్రి రాజీనామా చేసేలా ఆదేశించి దోషులను శిక్షించాలని, గ్రామీణ వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు పెరిగిన వేతనాలతో కూడిన ప్రతిష్టకర ఎన్జీ ఆర్ఈజీఏస్ ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఉత్తర ప్రదేశ్ పారిశ్రామిక ప్రాంతాలలో ఆయన డిమాండ్ల కోసం నిరసన తెలిపిన కార్మికులను వేధించకుండా వారికి న్యాయం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి సైదులు ఇమ్మానుయేల్ మారయ్య పుల్లయ్య కోటేష్ ఐజాక్ జోసఫ్ లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సోలార్ పవర్ ప్లాంట్ లు, ఆర్టీసీకి అద్దె ప్రాతిపదికన బస్సులు

మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. మండలంలోని గ్రామపంచాయతీలో మహిళా శక్తి భవనాలు కట్టించడం జరుగుతుందని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, డీఎస్ఓ మోహన్ బాబు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మండల ఏపిఎం వెంకటరెడ్డి, ఐకేపీ మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# పేదలను కొట్టి పెద్దలకు పెడుతున్న ప్రధాని మోడీ

## 12 ఏళ్లుగా దేశాన్ని మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం

## మోడీ 12 ఏళ్ల పాలనపై సిపిఎం సిపిఐ సెమినార్

**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 01, (ప్రజాజ్యోతి) : గత 12 ఏళ్లుగా మోడీ ప్రధానమంత్రిగా పేదలను కొట్టి పెద్దలకు పంచినట్టుగా పాలన సాగిస్తున్నాడని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి శ్రీనివాస చారి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు దోనూరి నర్సిరెడ్డి, రైతు సంఘం నాయకుడు తుమ్మల నర్సిరెడ్డి లు విమర్శించారు. సోమవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మోడీ 12 ఏళ్ల ప్రభుత్వంపై సెమినార్ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా మోడీ కార్పొరేట్ దిగ్గజాలకు దేశాన్ని దోచిపెడుతున్నాడని ధ్వజమెత్తారు. పేదలపై పెట్రోల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల భారాలను మోపుతూ కార్పొరేట్ సంస్థల ఓనర్లకు ఊడిగం చేస్తున్నాడన్నారు. నీతి నిజాయితీగా పనిచేస్తున్న కేరళ మాజీ సీఎం పినరై విజయంపై వీడి దాడులను చేయడం మోడీ పక్షపాత ధోరణికి నిదర్శనం అన్నారు. నీతి నిజాయితీగా ప్రజలకు సేవ చేసే వారంటే మోడీకి గిట్టదు అన్నారు. ఇప్పటికే అనేక పార్టీల నుంచి నాయకులను వీడి దాడులతో భయపెట్టి బిజెపిలో చేర్చుకుంటున్నారని విమర్శించారు. ఇతర పార్టీలలో ఉన్నప్పుడు అవినీతిపరులుగా కనిపించిన వ్యక్తులు బిజెపిలోకి రాగానే నీతిమంతులుగా ఎలా మారుతున్నారని సూటిగా ప్రశ్నించారు. బిజెపిలో ఉంటే నీతి నిజాయితీపరులు ఇతర పార్టీలలో ఉంటే అవినీతిపరుల అని నిలదీశారు. 12 ఏళ్లుగా దేశ ప్రజలకు మోడీ చేస్తున్న అన్యాయాలను గమనిస్తున్నారని తెలిపారు. దేశంలో నిరుద్యోగులు పెరిగిపోయి యువత పెడమార్గం పడుతున్నారన్నారు. ఎన్నికలు రాగానే ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చిన మోడీ ఎన్నికల అనంతరం వాటిని పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగుల సమస్య పెద్ద సమస్యగా మారబోతున్నదన్నారు. దేశవ్యాప్తంగా కుల మతాలను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడం పరిపాటిగా మార్పు మార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దూడ యాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేపల్లి లలిత, మండల కమిటీ సభ్యులు శివశెట్టి లాలయ్య, కర్తాల భిక్షం, రాచకొండ కృష్ణ, గంగాదేవి బిక్షపతి, చాడ నరసింహా, దౌల జంగయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి కొమ్ము



మల్లేశం, సిపిఐ మండల సహాయ కార్యదర్శి యాదగిరి వార్డు సభ్యులు గుండు లింగస్వామి కొమ్ముల గాలయ్య డోడ భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కప్పుల్లో టీ తాగుతున్నారా....! జాగ్రత్త



నాంపల్లి,జూన్ 01 (ప్రజా జ్యోతి):వేడి వేడి టీ, కాఫీ తాగడం చాలా మందికి ఇష్టం. కానీ రోజుకు రెండు కప్పుల కంటే ఎక్కువగా తాగడం అంత మంచిది కాదని వైద్యులు అంటున్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో పనిచేసే ఉద్యోగస్తులు టీ, కాఫీలు తాగడం వల్ల శరీరానికి రిలాక్స్ గా ఉన్నప్పటికీ ప్లాస్టిక్ కప్పుల్లో టీ, కాఫీ తాగడం ద్వారా అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లు అని వైద్యులు అంటున్నారు. ఈ ప్లాస్టిక్ కప్పులు మన శరీరంపై తీవ్ర స్థాయిలో సైడ్ ఎఫెక్ట్ కూడా కలిగిస్తాయి. ప్లాస్టిక్ గ్లాసులో వేడివేడి టీ తాగడం వల్ల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతుందని ,వేడి టీ పోయాగానే ప్లాస్టిక్ కరిగి అందులోని ప్రమాదకర రసాయనాలు మరియు వేలాది మైక్రో ప్లాస్టిక్ టీలో కలిసిపోతాయి. ఒక్కొక్క టీ కప్పులో సుమారుగా 25 వేల మైక్రో ప్లాస్టిక్స్ ఉన్నట్లు వైద్యులు కనుగొన్నారు. ఇవి ఆరోగ్యానికి హానికరమైన దీర్ఘకాలిక సమస్యలను తెచ్చిపెడతాయి. హార్మోన్ల ఆసమతుల్యత ఏర్పడుతుంది. ప్లాస్టిక్ కప్పులో వేడి టీ తాగడం ముఖ్యంగా గర్భిణి స్త్రీలకు మంచిది కాదు. డిస్పోజబుల్ ప్లాస్టిక్ కప్పుల్లో వేడి పానీయాలు తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ గ్లాసులో టీ త్రాగడం వలన ప్లాస్టిక్ కరిగిన విషపదార్థాలు కడుపులోకి చేరి జీర్ణవ్యవస్థను దెబ్బతీస్తాయి దీనివల్ల కడుపునొప్పి ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. వేడి టీ ప్లాస్టిక్ గ్లాస్ ను తాకినప్పుడు కంటికి కనిపించని మైక్రోప్ ప్లాస్టిక్ కణాలు పానీయంలో కలిసిపోతాయి. ఇవి రక్తం ద్వారా శరీరంలోకి ప్రధాన అవయవాలకు చేరి ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తాయి. ఈ విష రసాయనాల ప్రభావం నేరుగా కాలేయం, మూత్రపిండాలు మరియు నరాలు వ్యవస్థపై పడుతుంది. ప్లాస్టిక్ లోని విషవాయువులు మరియు కణాలు క్రమంగా శరీరంలో చేరడం వల్ల రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. టీ లేదా కాఫీ వంటి వేడి పానీయాలను తాగడానికి ప్లాస్టిక్ బదులు మట్టి కుండీలు, గాజు లేదా స్టెయిన్లెస్ స్టీల్ పాత్రలను ఉపయోగించడం చాలా మంచిది.

# అక్రమంగా పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలను కట్టడి చేయాలంటూ కలెక్టర్ కు ఫిర్యాదు

**మిర్యాలగూడ, జూన్ 01,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలో విద్యాశాఖ పర్మిషన్ లేకుండా పుట్టగొడుగుల్లా రోజుకు ఒక ప్రైవేటు పాఠశాల పుట్టుకొస్తున్నా విద్యాశాఖ అధికారులు నిద్రావస్థలో ఉండటం పై బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో విద్యాశాఖ పరిమిషన్ లేకుండా అనేక ప్రైవేటు పాఠశాలలు నడుస్తున్నప్పటికీ,విద్యా శాఖ అధికారులు పట్టించుకోకుండా ప్రైవేటు పాఠశాలలకు వత్తాసు



పలకడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. సమ్మర్ హాలిడేస్ లలో కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ప్రచారాలు చేస్తున్నాయని ఆరోపించారు. కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు డేస్కాలర్ విద్యార్థులకు సంవత్సరానికి లక్ష రూపాయలు వసూలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు నిద్ర మత్తులో ఉండటం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారీ స్పందించి కార్పొరేట్ పాఠశాలల్లో అక్రమ ఫీజుల వసూలను అరికట్టాలని, విద్యాశాఖ పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో దళిత సంఘం నాయకులు బైరం లక్ష్మీనారాయణ, బీసీ సంఘం నాయకులు ఆవుల రామన్న, సైదులు, రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కంకణాలగూడెంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సర్పంచ్ వీరేష్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 01, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడెం గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ పాలెం వీరేష్ గౌడ్ ఇందిరమ్మ ఇళ్ల ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో గ్రామ ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు ,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# పోచంపల్లి ఎంపీడీవోగా మల్లం విజయ బాధ్యతలు స్వీకరణ

**భూదాన్ పోచంపల్లి, జూన్ 1 (ప్రజాజ్యోతి)**



మండల నూతన ఎంపీడీవోగా మల్లం విజయ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మల్లం విజయ మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పారదర్శక పరిపాలనకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. అనంతరం పలువురు రాజకీయ నాయకులు ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు

# విఓఏల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**–బీఆర్ఎస్ నాయకులు ఊరిపక్క నాగేష్**

మర్రిగూడ, జూన్ 01(ప్రజా జ్యోతి ):మర్రిగూడ మండలంలో తెలంగాణ ఎల్‌కేపీ–వీఓఏఎస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మెకు బీఆర్ఎస్ నాయకులు ఊరిపక్క నాగేష్ సంఘీభావం ప్రకటించారు. సమ్మె శిభిరాన్ని సందర్శించి విఓఏలతో మాట్లాడిన ఆయన వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న విఓఏలు ఎన్నో ఏళ్లుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారని,అలాంటి సిబ్బంది తమ హక్కుల కోసం రోడ్డెక్కి నిరవధిక సమ్మె చేయాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.విఓఏలకు కనీస వేతనం రూ.20 వేలుగా నిర్ణయించాలని, ఎస్‌ఈఆర్పీ ఉద్యోగులుగా గుర్తించి హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతులు కల్పించాలని,జీఓ 58ను సవరించాలని, విధుల నిర్వహణకు అవసరమైన ట్యాబ్‌లు,ఇంటర్నెట్ సౌకర్యం



కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.విఓఏల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని,లేకుంటే ఉద్యమం మరింత ఉధృతమయ్యే అవకాశముందని హెచ్చరించారు. ప్రజల సంక్షేమం కోసం కష్టపడుతున్న విఓఏల పట్ల ప్రభుత్వం మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, విఓఏ లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏరుకొండ అబ్బయ్య పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో రెండు గడ్డివాములు దగ్ధం.

నేరేడుచర్ల జూన్ 1 (ప్రజా జ్యోతి )




నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామంలో వల్లం చెట్ల భుజంగరావు నివాసంలో పశువుల పాక కు షార్ట్ సర్క్యూట్ జరిగి పది ఎకరాల గడ్డివాము మరియు పక్కనే ఉన్న కుక్కడపు శంకర్ మూడు ఎకరాల గడ్డివాములు ఆగి కి ఆహుతి అయ్యాయి. ఇట్టి అగ్ని ప్రమాదం వల్ల భుజంగరావుకి సుమారు 80 వేల రూపాయల నష్టం కలగగా ప్రక్కనున్న కుక్కలకు శంకర్కు 15వేల రూపాయల గడ్డి తన పాత మోటర్ సైకిల్ దగ్ధమై కొంత ఆర్థిక నష్టం వాటిల్లింది. గ్రామంలోని ఇరువురి రైతులకు పశువులు ఉన్నందున పశువుల ఆహారం కోసం వ్యవసాయ గడ్డిని భద్రపరచుకోగా భుజంగరావు పశువుల పాకకు షార్ట్ సర్క్యూట్ జరిగి రెండు గడ్డివాములు దగ్ధమైన సంఘటన సోమవారం పెంచికల్ దిన్నె గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు హుజూర్నగర్ డివిజన్ అగ్నిమాపక సేవల శాఖ వారు వెంటనే స్పందించి గ్రామ యువకులు మరియు జెసిబి సహకారంతో మంటలను ఆర్పి వేయడం జరిగింది. అనంతరం గ్రామ జిపిఓ వీరమణి ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా పై రెండు గడ్డివాములు పూర్తిగా దగ్ధమైన దృశ్యాలను తిలకించి నోట్ పై చేసుకోవడం జరిగింది.

# బదిలీపై వెళ్తున్న పంచాయతి కార్యదర్శికి సన్మానం

**ఆలేరు జూన్ 1 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు పంచాయతీ కార్యదర్శిగా శశికాంత్ గౌడ్ ఇంతకాలం విధులు నిర్వహించి బదిలీపై గుండ్లగూడెం గ్రామానికి వెళుతున్న సందర్భంగా సోమవారం కొల్లూరు గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో



గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గాజుల దశరథ, వార్డు సభ్యులు సురేషు, మస్తాను,, కారోబార్ రమేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాజగోపాల్ రెడ్డిని కలిశారు... రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్నారు !

**మోత్కూరు, జూన్ 1 (ప్రజా జ్యోతి):**

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినశీ సందర్భంగా మోత్కూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన క్యాంప్ ఆఫీసులో సోమవారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నోట్ బుక్స్, పెన్స్, స్కూల్ మెటీరియల్స్ అందజేశారు. రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయం లో నిర్వహించిన రక్త దాన శిబిరంలో మోత్కూర్ యువజన కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి కిరణ్, బొల్లేపల్లి శ్రవణ్, కాశమేని రవికుమార్, మహమ్మద్ షాకిర్, బీసు రాహుల్ 5 గురు వ్యక్తులు రక్తదానం చేసి రాజగోపాల్ రెడ్డి పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం మెమొంటోలు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్



ఉపాధ్యక్షుడు వంగాల సత్యనారాయణ , మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండెగోని రామచంద్ర గౌడ్, కౌన్సిలర్లు, కారుపోతుల వెంకన్న గౌడ్, మెంట రమణ నగేష్, కూర్మిళ్ల ప్రమీల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమీర్, మాజీ సర్పంచ్ తండా సత్తయ్య, ఉప సర్పంచ్ బండ లింగయ్య, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, బొల్లెపల్లి శ్రవణ్, కాశమేని రవి కుమార్, అలకుంట్ల శ్రీను, బీసు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

**– అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు**

**– మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి**

**హాలియా,జూన్1(ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పనిచేస్తుందని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.హాలియా మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నేటి వరకు 55 ఇండ్ల నిర్మించుకొని గృహప్రవేశాలు జరిగాయని తెలిపారు.నిరుపేదలకు గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సహకారంతో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ లు బొంగరాల యేసు రాజు,చెరుపల్లి ముత్యాలు,దెపావత్ ప్రసాద్ నాయక్,కౌన్సిలర్ సలహాదారులు



నకిరేకంటి సైదులు,మజహార్ మొహియుద్దీన్,పిల్లి ఆంజనేయులు,ఎడవల్లి రంజిత్, కడ మంచి శ్రీను,కో ఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి, ఎండి రషీద్ పాల్గొన్నారు.

# నాగారం పర్యటనకు వస్తానన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

– జన్మదినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



**నాగారం జూన్ 01ప్రజా జ్యోతి.**

మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జాజుల వీరయ్య, టీపీసీసీ సోషల్ మీడియా తుంగతుర్తి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కొలిపాక సాయి కుమార్, నాగారం ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు కన్నెబోయిన నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేను ఉమేష్, కన్నెబోయిన మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు నాగారం మండలానికి రావాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆహ్వానించారు. దీనికి స్పందించిన ఆయన, త్వరలోనే నాగారం పర్యటనకు వస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

# సర్పంచుల బకాయి బిల్లులు చెల్లించాలి

## అక్రమ అరెస్టును ఆపలేరు

**ఆలేరు జూన్ 1 ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు అవుతున్న గతంలో సర్పంచులు చేసిన పెండింగ్ బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సూరిది యాదయ్య గౌడ్ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు రాజపేట మండలాల నుండి గ్రామ సర్పంచులు సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమంలో వారు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలు అభివృద్ధి చెందాయ్ అన్నారు. గతంలో గ్రామాలు



అభివృద్ధి చెందాలంటే చేతుల నుండి డబ్బులు పెట్టి అప్పుల పాలు అయ్యామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం కనికరం లేదా అని మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో సర్పంచులు భయపడబోమాన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి గతంలో చేసిన పనులకు పెట్టిన ఖర్చులు చూసి మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జాల సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, రాఘవపురం సర్పంచ్ బక్క రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛమైన గ్రామాల కోసం ఎస్ డబ్ల్యూయం-- 2026 నిబంధనల పోస్టర్ ఆవిష్కరణ

**భువనగిరి, జూన్ 1(ప్రజా జ్యోతి న్యూస్):**

గ్రామాలు, పట్టణాలను మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దే దిశగా మరో ముందడుగు పడింది. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ మరియు శాస్త్రీయ ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ ఎస్ డబ్ల్యు యం--2026 నిబంధనల పోస్టర్‌ను అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఘన వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చని అధికారులు తెలిపారు. ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి అందించడం ద్వారా పరిశుభ్రమైన పరిసరాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు, శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



స్వచ్ఛమైన గ్రామాలు -- ఆరోగ్యకరమైన సమాజం లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

# పేదల కలకు 'ఇందిరమ్మ' భరోసా!

## కొయ్యలగూడెంలో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

## నిరుపేదలకు అండగా ప్రభుత్వం: మాచర్ల సంతోష్ కుమార్

## సంక్షేమ ఫలాలు అర్హులకు చేరడమే లక్ష్యం: సర్పంచ్ స్వప్న అశోక్

**చౌటుప్పల్, జూన్ 1 ( ప్రజా జ్యోతి ):**

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం 'ఇందిరమ్మ ఇళ్లు' నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తోందని కొయ్యలగూడెం సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఆమె ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాచర్ల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం కొండంత భరోసా కల్పిస్తోందన్నారు. ప్రతి అర్హుడు సంక్షేమ ఫలాలను పొందేలా స్థానిక యంత్రాంగం కృషి చేస్తోందని



వివరించారు. అనంతరం మాచర్ల సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పవన్ కళ్యాణ్, ఉపసర్పంచ్ జెల్ల పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మారం జలందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు పిస్కా సంజీవ, పిల్లలమర్రి సుజాత, మాధురి నగేష్, రచ్చ ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుర్రం మోహన్‌రెడ్డి, ఎర్రగుంట నరసింహ, బొడ్డు రాధా, నాయకులు గుర్రం రాఘవేంద్ర, ఏళ్ల మురళి, పోటబత్తిని పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుడిసెల్లో ఇందిరమ్మ వెలుగులు ...

**హాలియా,జూన్1(ప్రజా జ్యోతి)**

నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారానే సాకారం అవుతుందని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశానుషారం మండలంలోని పాలెం, చింతగూడెం,రామడుగు,కుపాస్ పల్లి,మారేపల్లి గ్రామాలలో లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ గృహా ప్రవేశం చేసి లబ్ధిదారులను అభినందించి వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల సొంతింటి కలను సహకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి,బైరెడ్డి కోటిరెడ్డి,సర్పంచులు హరిబాబు, నర్సిరెడ్డి,మదన్ రెడ్డి,సరస్వతి లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరాకుల సైదులు,లక్ష్మారెడ్డి,మందడి సుధాకర్ రెడ్డి,గుంటక మణికంఠ, పేర్ల బాలు,సైదాం,మురళి,కొండల్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల ప్రారంభానికి ముందే హాస్టళ్లలో సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

## ప్రభుత్వ హాస్టళ్లను తనిఖీ చేసి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి: కలెక్టర్ అనురాగ్ జయంతి



**భువనగిరి, జూన్ 1(ప్రజా జ్యోతి న్యూస్)**

జిల్లాలో పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత స్పెషల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో మండల స్పెషల్ అధికారులకు హాస్టళ్ల తనిఖీ కోసం రూపొందించిన ఆన్‌లైన్ యాప్ వినియోగంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లను క్షేత్రస్థాయిలో సందర్శించి అక్కడి సౌకర్యాలు, మౌలిక వసతులు, మరమ్మతుల అవసరాలు, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం, విద్యుత్, ఫర్నిచర్ తదితర అంశాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాల ఆధారంగా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా అన్ని హాస్టళ్ల వివరాలను నమోదు చేసి నివేదికలు సమర్పించాలని స్పెషల్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల ప్రారంభానికి ముందే హాస్టళ్లను పూర్తి స్థాయిలో సిద్ధం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి - సీఐటీయూ



**భూదాన్ పోచంపల్లి, జూన్ 1(ప్రజాజ్యోతి)**

గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల సకాలంలో వేతనాలు చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. గ్రామాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించడంతో పాటు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, రెండో పీఆర్సీలో గుర్తింపు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కలకొండ బాబు, ఉపేందర్, స్వామి, సలీం, శారద, హంసమ్మ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్

**హాలియా,జూన్1(ప్రజా జ్యోతి)**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సోమవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను సర్పంచ్ అలుగుల బ్రహ్మానంద రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కూలీలందరికీ ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి కూలి ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని సన్న చిన్న కారు రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా సబ్సిడీ పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం కారణంగా ఉపాధి హామీ కూలీలకు



మజ్జిగను చల్లటి మంచినీళ్లు పంపిణీ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గార్లపాటి గోవర్ధన్, వార్డు సభ్యులు బూడిద శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పేదింట వెలుగులు నింపిన 'ఇందిరమ్మ'

**చౌటుప్పల్, జూన్ 1 ( ప్రజా జ్యోతి ):**

పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాల్లో కొత్త ఆశలు నింపుతోందని తుప్రాన్‌పేట్ సర్పంచ్ బక్కతట్ల రాధికా శ్రీశైలం అన్నారు. మండలంలోని తుప్రాన్‌పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గంధం మానస--సంతోష్ కుటుంబం నూతన



గృహంలో సోమవారం గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొని గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే జన్మదినం రోజే ఓ నిరుపేద కుటుంబం కొత్త ఇంట్లోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో బంగారు విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, ఉపసర్పంచ్ ముద్దం రమేష్ యాదవ్, వార్డు సభ్యులు పోచమోని అండాలు, బక్కతట్ల శ్రీకాంత్, వరుకూరి బాలకృష్ణ, మంటిపల్లి మల్లయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గంధం భాగ్యమ్మ అశోక్, చిమ్ముల వెంకటరెడ్డి, గంధం సంతోష్ ఆంజనేయులు, బాతరాజు లావణ్య నరసింహ, నాయకులు వరుకూరి యాదయ్య, వరుకూరి బాలరాజు, ఎర్ర శ్రీధర్, చంచల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



# చీర ఉయ్యాల ఊగుతూ బాలిక మృతి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 01 (ప్రజాజ్యోతి):**

మండలంలోని కప్రాయిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఉడుత తేజశ్రీ (11) ఇంటి దగ్గర చీరతో ఉయ్యాల ఊగుతున్న సమయంలో ప్రమాదవశాత్తు చీర మెడకు చుట్టుకోవడంతో ఊపిరాడక మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. తల్లి మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలో ఈ ఘటన విషాదాన్ని నింపింది.



# మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా దేవేందర్

**- రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక**

చౌటుప్పల్, జూన్ 1 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పంతంగి గ్రామానికి చెందిన బోయ దేవేందర్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహించిన



కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బీర్ల ఐలయ్యతో పాటు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# డీజే నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి... ఎస్ఐ బి. శ్రీకాంత్ గౌడ్




**గరిడేపల్లి,జూన్ 01(ప్రజా జ్యోతి):**

డీజే యజమానులు, నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని గరిడేపల్లి ఎస్ఐ బి. శ్రీకాంత్ గౌడ్ సూచించారు.సోమ వారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో డీజే నిర్వాహకులకు నిర్వహించిన కౌన్సిలింగ్లో ఆయన మాట్లాడారు రాబోయే పండుగలు,వివాహాలు, శుభకార్యాల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం డీజే యజమానులను బైండోవర్ చేసినట్లు తెలిపారు.సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా డీజే కార్యక్రమాలు నిర్వహించడం చట్టవిరుద్ధమని, అనుమతులు పొందినప్పటికీ శబ్ద పరిమితులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించి అధిక శబ్దంతో డీజేలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం తో పాటు సౌండ్ సిస్టమ్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేస్తామని హెచ్చరించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్ఐ కోరారు.

# ఘనంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

నాంపల్లి,జూన్, 01(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సంబరాల్లో మండల పరిధిలో 11 స్థానాల ఎంపీటీసీలు, అన్ని గ్రామాల సర్పంచులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున కేక్ లు కట్ చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో నాయకులు కేక్ కట్ చేసి, రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజాసేవలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి, పెద్దిరెడ్డి సంజీవ




రాజు రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్యలతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**చింతలపాలెం, జూన్ 1 (ప్రజా జ్యోతి) :**



చింతలపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు, సీఐటీయూ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తమ సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్కు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవలందిస్తున్నప్పటికీ వారి జీవన పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల మాదిరిగానే గ్రామపంచాయతీ కార్మికులకు కూడా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాన్ని రూ.16 వేలకు పెంచి చెల్లించడంతో పాటు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలను సర్పంచులతో సంబంధం లేకుండా నేరుగా కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించాలని కోరారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు వట్టపు సైదులు, చింతలపాలెం గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ షేక్ అమీర్ సాహెబ్, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు



- ఎఫ్టీఎల్ పరిధిలో మట్టి పోసి నిర్మాణాలు చేపడితే సహించం
- నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు తప్పవు
- ఇరిగేషన్,రెవెన్యూ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

**చౌటుప్పల్, జూన్ 1( ప్రజా జ్యోతి )**



చెరువుల ఉనికిని కాపాడటంలో రెవెన్యూ, ఇరిగేషన్ యంత్రాంగాలు కఠినంగా వ్యవహరిస్తాయని చౌటుప్పల్ డి ఈ వెంకటరమణ స్పష్టం చేశారు. ఎఫ్టీఎల్ (పూర్తి నీటిమట్టం) పరిధిని ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.?మండల పరిధిలోని దేవలమ్మ నాగారం చెరువులో నిబంధనలకు విరుద్ధంగా మట్టి పోసి, నిర్మాణ పనులు సాగిస్తున్నారంటూ అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో సోమవారం వారు సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సంయుక్తంగా పర్యటించి, పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ డీఈ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను, ముఖ్యంగా జలవనరులను ఆక్రమించడం అక్షంతవ్యమైన నేరమని స్పష్టం చేశారు. ఎఫ్టీఎల్ పరిమితులను దాటి ఎలాంటి పనులు చేపట్టినా సహించేది లేదన్నారుప్రకృతి వనరులను ధ్వంసం చేస్తూ, నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తహసీల్దార్ వెంకటరమణ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా చెరువుల పరిధిలో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. విలువైన చెరువుల రక్షణకు ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించి, సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్, రెవెన్యూ,శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన అమీనాబాద్ అంబేద్కర్ యూత్ క్రికెట్ టోర్నమెంట్

**అనంతగిరి జూన్ 01 ( ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని అమీనా బాద్ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది.మే నెల 23 నుండి 10 రోజుల పాటు జరిగిన టోర్నమెంట్లో మొదట బహుమతి మంగాపురం తండా,రెండవ బహుమతి బోధలబండా,తృతీయ బహుమతి కోదాడ,నాల్గవ బహుమతి అంబేద్కర్ యూత్ అమీనాబాద్ గెలుపొందారు.ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోటీల్లో సుమారు 30 టీములు పాల్గొన్నాయి.అనంతరం దాతల చేత బహుమతుల ప్రధానం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసిన నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కు సహకరించిన దాతలకు క్రీడాకారులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలకమూడి శ్రీనివాసరావు,పాలవరం సర్పంచ్ మట్టపల్లి నరేష్,గోపతి లక్ష్మణ్, గోపతి నరేష్ సురేష్,బోడపూడి లక్ష్మీనారాయణ, కొండమడుగుల వెంకటేశ్వర్లు,బలుసుపాటి ఉపేందర్, మీసాల లక్ష్మణ్ కొండమడుగుల అశోక్, రామినేని నవీన్, కమిటీ సభ్యులు డీ.నరేష్,నిఖిల్,నితిన్,సాయి,అశోక్,రంజిత్,సాయి,రాకేష్,విష్ణు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## సాగర్ పట్టణ ఎస్ఐ సతీష్

**నాగార్జునసాగర్ జూన్ 1 ప్రజా జ్యోతి**




సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నాగార్జునసాగర్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ పిలుపునిచ్చారు.సోమవారం విజయపురి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక ప్రజలకు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ సందర్భంగా ఎస్ ఐ సతీష్ మాట్లాడుతూ,సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు సరికొత్త పంథాల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు,తక్కువ పెట్టుబడితో,ఎలాంటి శ్రమ లేకుండా ఇంట్లోనే కూర్చుని వేలల్లో,లక్షల్లో లాభాలు సంపాదించవచ్చంటూ వచ్చే ఆన్లైన్ వ్యాపార ప్రకటనలను నమ్మి డబ్బులు పెట్టుబడిగా పెట్టి మోసపోవద్దని హెచ్చరించారు,ఫేస్బుక్,ఇన్స్టాగ్రామ్,యూట్యూబ్ వచ్చే ఆకర్షణీయమైన,నకిలీ ప్రకటనలను క్లిక్ చేయవద్దని,తెలిపారు అలాగే,పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో టాస్క్లు ఇస్తూ డబ్బులు గుంజే ముఠాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు,ఓఎల్ఎక్స్ వంటి ప్లాట్ఫామ్లలో సెకండ్ హ్యాండ్ వస్తువులు,కార్లు,బైక్లు కొనుగోలు చేసేటప్పుడు లేదా అమ్మేటప్పుడు ముందస్తుగా ఎలాంటి డబ్బులు చెల్లించవద్దని కోరారు,సైబర్ వంచకులు తాము ఆర్మీ ఆఫీసర్లమని,ప్రభుత్వ ఉద్యోగులమని నమ్మించి,క్యూఆర్ కోడ్లు పంపి ఖాతాలు ఖాళీ చేస్తున్నారని తెలిపారు,సైబర్ మోసానికి గురైనట్లయితే ఏమాత్రం సమయం వృథా చేయకుండా వెంటనే 1930 అనే ఉచిత హెల్ప్లైన్ నంబర్కు కాల్ చేయాలి.లేదా షష.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ వెబ్సైట్లో ఫిర్యాదు నమోదు చేయాలి.బాధితులు ఎంత త్వరగా స్పందిస్తే,సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోకి వెళ్లిన డబ్బును సీజ్ చేసి,తిరిగి పొందే అవకాశం అంత ఎక్కువగా ఉంటుందనారు,తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్,వాట్సాప్ మెసేజ్లకు స్పందించవద్దని,మీ బ్యాంక్ ఓటీపీలు (ూూ),పిన్ నంబర్లు,వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని ఎస్సై స్పష్టం చేశారు.ఈ అవగాహన సదస్సులో స్థానిక యువకులు,వ్యాపారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులు కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డ

**మునుగోడు, జూన్, 01,( ప్రజా జ్యోతి)**



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి 59వ జన్మదిన వేడుకలు మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల మధ్యన కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకున్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో తన సతీమణి లక్ష్మితో కలిసి మొక్కలు నాటారు..59 సంవత్సరాలను పురస్కరించుకొని 59 మొక్కలను ప్రజలతో కలిసి నాటారు... అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం హాల్లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తాన్ని డొనేట్ చేస్తున్న యువకుల్ని ప్రోత్సహించారు జన్మదినం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేద పండితులు రాజగోపాల్ రెడ్డి దంపతులకు ఆశీర్వదించారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి, కుమారుడు సంకీర్త్ రెడ్డి, కోడలు తరుణ్య, మనమరాలు వాన్య తో పాటు కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు మనగోడు నియోజకవర్గ ముఖ్య నాయకులతోపాటు అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.. నియోజకవర్గానికి చెందిన అధికారులు పోలీసులతో పాటు వివిధ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు

# క్రీడలతోనే మానసికోల్లాసం: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**- చౌటుప్పల్లో ముగిసిన క్రికెట్ పోటీలు**

**- విజేతలకు బహుమతుల ప్రదానం**

**చౌటుప్పల్, జూన్ 1( ప్రజా జ్యోతి )**

యువత క్రీడల్లో రాణించడం ద్వారా మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై, గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకుల సమక్షంలో రాజగోపాల్రెడ్డి కేక్ కట్ చేయగా, పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ?గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్ఛార్జ్ పబ్బు రాజు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదల పావని రమేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రాసేనారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్, మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బానబోయిన రామకృష్ణ యాదవ్. ? డీసీసీ కార్యదర్శి అర్ధ వెంకట్రెడ్డి, బోయ దేవేందర్, కాసార్ల శ్రీనివాసరెడ్డి, కొండూరు ధర్మేందర్ గౌడ్, పర్నె శివారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్, పలువురు కౌన్సిలర్లు, సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ సిలిండర్లు పేలి.. ఇల్లు దగ్ధం

**హాలియా,జూన్1(ప్రజా జ్యోతి)**

హాలియా పట్టణంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సాయి ప్రతాప్ నగర్ లోని సముద్రాల భాస్కర్ అనే వ్యాపారి ఇంట్లో నిల్వ ఉంచిన సిలిండర్లు ప్రమాదవశాత్తు పేలడంతో ఇల్లు దగ్ధమైంది.సోమవారం మధ్యాహ్నం పిండి వంటలు చేస్తుండగా అకస్మాత్తుగా మంట రావడంతో గ్యాస్ సిలిండర్లకు అంటుకొని




భారీగా మంటలు ఎగిసిపడ్డాయి.దీంతో ఇంట్లో ఉన్న సామాన్లు ఎలక్ట్రానిక్ వస్తువులు ఏసీలు వాషింగ్ మిషన్ బీరువా బట్టలు అగ్నికి ఆహుతి అయ్యాయి.సిలిండర్లు పేలడంతో శబ్దానికి చుట్టుపక్కల పరిసర ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోయారు.సమాచారం అందుకున్న స్థానిక ఫైర్ సిబ్బంది హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఘటన జరిగిన సమయంలో బాధితుడు భార్య, కూతురు అత్త ఇంట్లోనే ఉన్నారు. అదృష్టవశాత్తు ఎవరికి గాయాలు కాలేదు.హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి ఎస్ఐ బండి సాయి ప్రశాంత్ లు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు.అధికారులు సకాలంలో ఘటన స్థలానికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టడంతో మంటలు సమీప ఇళ్లకు వ్యాపించకుండా అడ్డుకుని పెను ప్రమాదాన్ని నివారించగలిగారు.మంటల్లో కొంత మొత్తం నగదు బంగారం విలువైన వస్తువులు కాలిపోయినట్లుగా బాధితుడు భాస్కర్ పోలీసులకు తెలిపారు.

# నీటి సమస్య ఉండకుండా చూసిన మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్

**ఆలేరు జూన్ 1 ప్రజాజ్యోతి**

ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని వార్డుకు ఐదు ట్యాంకర్లు పంపించిన నీటి ఎద్దడి ఉండడం చూసి ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ నీటి సమస్య రాకుండా చూసి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో 5 లక్షల రూపాయలతో నీటి పంపు బోరు ఏర్పాటుచేసి సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ 12 వార్డులలో నీటి సమస్య రాకుండా ఉండడానికి పాత బోర్లు రిపేరు చేసి వాటికి మోటారు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. మున్సిపల్ వార్డులలో ఏమైనా సమస్యలు ఉంటే సమాచారం ఇచ్చి సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు మరియమ్మ మార్కు, జూకంటి సంపత్, సరిత శ్రీకాంత్, నీరజ సిద్ధులు, మేనేజర్ జగన్మోహన్, నాయకులు పోరెల్ల సతీష్, విజయ్ కుమార్, రాజశేఖర్, లోకేష్, మహేష్ ,సలీం పాల్గొన్నారు



# నూతన ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంపీ

**భువనగిరి,జూన్ 1(ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణం లోని 8,వ వార్డులో,నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మరియు భువనగిరి ఎంపి,చామల కిరణ్ కుమార్ రెడ్డి యాదాద్రి జిల్లా కలెక్టర్,కౌన్సిలర్ శేక్ తాహేరా బబ్లు,ఈసందర్భంగా ఎమ్మెల్యే కుంభంమాట్లాడుతు ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి కాంగ్రెస్,ప్రభుత్వం లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అత్యధికం గా భువనగిరి





నియోజకవర్గం లో మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు.నిరుపేద ప్రజలు ఈరోజు సగర్వంగా తమ సొంత ఇండ్లను నిర్మించుకుం టున్నారని అన్నారు.నిరుపేద లకు సొంత ఇంటి కళ నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ కె దక్కుతుందని అన్నారు.అలాగే వార్డు కౌన్సిలర్ తాహేర మాట్లాడుతూ 8వ వార్డులో అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు కానీ ఏ ఇతర సమస్య లు ఉన్న వెంటనే పట్టించుకొని అట్టి సమస్యలను తీరుస్తున్న ఏకైక ఎమ్మెల్యే కుంభం అని అన్నారు.అనంతరం గృహ ప్రవేశం చేసిన వారికి నూతన వస్త్రాలు అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో వార్డు అధికారులు మున్సిపల్, చైర్మన్,మరియు మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ లు మరియు వార్డు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 01, (ప్రజాజ్యోతి) : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఆయన చిత్రపటాలను ఏర్పాటు చేశారు. పలు గ్రామాలలో కేకులను కట్ చేసి పంపిణీ చేశారు. మండల కేంద్రంలో భారీ కేకును కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు కత్తుల లక్ష్మయ్య, మండల కమిటీ అధ్యక్షుడు శ్రీనునాయక్, స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, నాయకులు దోనూ జైపాల్ రెడ్డి, కుక్కల నరసింహ, కరెంటు బిక్షపతి నాయక్, బుజ్జి నాయక్, ముద్దంగుల నరసింహ, ధనుంజయ గౌడ్, పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణికి 103 దరఖాస్తులు

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 01(ప్రజాజ్యోతి)**

:ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు.పాత ప్రజావాణి పోర్టల్లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు.అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయన పేర్కొన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి

కార్యక్రమంలో భూ సమస్యలకి సంబందించి 57 దరఖాస్తులు, డీపీఓ 6, మున్సిపాలిటీ 6, డిడబ్ల్యుఓ 4, మిగిలిన 30 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 103 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డీఏవో, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డిఈఓ అశోక్, డిసిఓ ప్రవీణ్, డివైఎస్ఓ వెంకటరెడ్డి, ఎస్సి సంక్షేమ అధికారి దయానందరాణి, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





# బక్కహేమ్లా తండా కార్యదర్శి ఎర్రపహాడ్ కు బదిలీ

**నూతనకల్.. జూన్ 01 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా గడ్డమీది శ్రీనాథ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా మండల పరిధిలోని బక్కహేమ్లా తండాలో విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు వారు తెలిపారు. గ్రామ అభివృద్ధికై గ్రామ పాలకమండలితో పాటు గ్రామ ప్రజలంతా సహకరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ తో పాటు పాలకమండలి సభ్యులు,గ్రామ పెద్దలు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యదర్శికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామానికి చెందిన అనంతుల ఉపేందర్



రాధిక దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశానికి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్, ఉప సర్పంచ్ మంగళపల్లి నారాయణ, మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, పాలకమండలి సభ్యులు చిర్ర శ్రీనాథ్ గౌడ్, నారగాని యాకస్వామి, కొండ్ర గణేష్, గ్రామ పెద్దలు జలగం యాగనందం, పసుల రాములు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

**రాష్ట్రంలో తడిసిన ధాన్యానికి పూర్తి మద్దతు ధర**

**చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 01(ప్రజాజ్యోతి):రైతులు పండించిన ధాన్యాన్ని గింజ లేకుండా పూర్తిస్థాయిలో పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల,భారీ నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు.రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ మద్దతు ధరకు కొనుగోళ్లు చేపడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 354 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అదనపు సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. జిల్లాలో 71 రైస్ మిల్లులను కొనుగోలు కేంద్రాలకు అనుసంధానం చేయగా, మరో 22 మిల్లులను అదనంగా ధాన్యం సేకరణకు సిద్ధం చేసినట్లు వివరించారు.

బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఎన్నికల కారణంగా కూలీల కొరత ఏర్పడటంతో ధాన్యం ఎగుమతులు, దిగుమతుల్లో కొంత జాప్యం జరిగిందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. లారీల కొరతను అధిగమించేందుకు పోలీసు శాఖ సహకారంతో ఇసుక, సిమెంటు ఇతర అవసరాలకు వినియోగిస్తున్న లారీలను ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది కలుగకుండా రవాణాకు మళ్లించినట్లు పేర్కొన్నారు.గత ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పంట సీజన్‌లో అత్యధిక స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత రాష్ట్రానికి దక్కిందన్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరతో కొనుగోలు చేశామని చెప్పారు. రైతుల ఖాతాల్లో కొనుగోలు చేసిన 48 నుండి 72 గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని వెల్లడించారు.

భారతదేశంలో యాసంగి వరి ధాన్యంలో 63 శాతం తెలంగాణ నుంచే సరఫరా అవుతుందని, వరి ఉత్పత్తి, కొనుగోళ్లలో



తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని జూన్ 4 నాటికి పూర్తిగా తరలించి కొనుగోలు ప్రక్రియను ముగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, ఎస్పీ కె.నరసింహ, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డీఎస్ఓ మోహన్ బాబు, ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపీడీవో లాజర్, ఏపీఎం లక్ష్మి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వై.చామంతి,నరేష్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పేదవాడి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం

## రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఇంద్రమీనులను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ జూన్ 01(ప్రజాజ్యోతి ప్రతినిధి): పేదవాడి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా



కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. సోమవారం ఆయన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ తో కలిసి దేవరకొండ నియోజకవర్గంలోని దేవరకొండ మండలం, శక్రు తండా గ్రామంలో నిర్మించిన 6 ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో గృహప్రవేశ కార్యక్రమాన్ని చేయించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలతో బ్యాండు వాయిద్యాలు, పూల వర్షం, హారతులతో వారికి ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ గృహాలను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి కుటుంబం సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. దేవరకొండ ఎమ్మెల్యే



బాలు నాయక్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏ తండాలోనూ గుడిసెలు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని అన్ని తండాలను గుడిసెలు లేని తండాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యం, తదితర మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపారు. అనంతరం దేవరకొండ ఆర్టీఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూసేకరణ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పురోగతి లేని దరఖాస్తులు, ప్రతిపాదనలను తొలగించి అర్హులైన కొత్త లబ్ధిదారుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో దేవరకొండ ఆర్డిఓ పద్మప్రియ, తహసిల్దార్ సంజీవ్ కుమార్, ఎంపీడీవో డానియల్, గ్రామ సర్పంచ్ మోహనలాల్, రామ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి కీర్తి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు, ప్రజాప్రతిని పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశం

భువనగిరి, జూన్ 1(ప్రజా జ్యోతి న్యూస్): ప్రజావాణిలో వచ్చిన ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరా రావుతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన 89 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా వచ్చిన అర్జీలలో రెవెన్యూ శాఖకు అత్యధికంగా 46 దరఖాస్తులు అందగా, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు 8, డివిజనల్ పంచాయతీ శాఖకు 5, మున్సిపాలిటీకి 4, పీడీ హౌసింగ్‌కు 3 దరఖాస్తులు వచ్చాయి. సివిల్ సప్లైస్, మైనింగ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా పరిషత్, ఇరిగేషన్ శాఖలకు రెండేసి దరఖాస్తులు అందగా, ఎలక్ట్రిసిటీ, ఎక్సైజ్, పశుసంవర్ధక, ఎస్సీ కార్పొరేషన్, శిశు సంక్షేమం, బీసీ వెల్ఫేర్, ఎంప్లాయిమెంట్, మత్స్య, చేనేత, వ్యవసాయం, విద్య, లీగల్ సెల్ శాఖలకు ఒక్కో దరఖాస్తు వచ్చినట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిజయమ్మ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగి రెడ్డి తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి రోల్డ్ మోడల్ గా హుజూర్ నగర్ హౌసింగ్ కాలనీ

## -రాష్ట్ర మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్, జూన్ 01 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రానికి రోల్డ్ మోడల్ గా హుజూర్ నగర్ హౌసింగ్ కాలనీ ఉంటుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 మోడల్ కాలనీ ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒకే దగ్గర 2160 ఇండ్లను పూర్తి చేసి పేదలకు అందిస్తున్న ఘనత తనకు దక్కడం అదృష్టమన్నారు.అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామన్నారు.భారతదేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు సన్నబియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్నిదే అన్నారు.గత పాలకులు పేదలకు దొడ్డు బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా అందిస్తే దొడ్డు బియ్యం ప్రజలు తినలేక కోళ్ల ఫారంలకు ఇతర అవసరాలకు అమ్ముకునే వారని అన్నారు.నేడు రాష్ట్రంలో ప్రతి ఇంట్లో సన్న బియ్యం ఆనందంగా పేద ప్రజలు తింటున్నారని ఆనంద వ్యక్తం చేశారు. అంతకుముందు వేపల సింగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి మాట్లాడారు...పేదలకు సొంత గూడును నిర్మించాలని తపనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను పేద ప్రజలకు అందిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కొత్త చరిత్రను సృష్టిస్తుందన్నారు.అనంతరం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా సిఎంఆర్ చెక్కులను,షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కులను



పంపిణీ చేసి మాట్లాడారు...రాష్ట్రంలో ఉన్న మహిళల అభివృద్ధికై మహిళా సంఘాల ద్వారా రుణాలు,మహిళల అభివృద్ధికై మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను అందిస్తున్నామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించిన ఘనత ప్రజా ప్రభుత్వాన్నిదన్నారు.హుజూర్ నగర్ అభివృద్ధి కొరకై నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,జిల్లా ఎస్పీ నరసింహ,డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,మున్సిపల్ చైర్మన్లు దొంతగాని శ్రీనివాస్, కొనతం వెంకటరెడ్డి వైస్ చైర్మన్లు తన్నీరు మల్లికార్జున్,నూకల సందీప్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్,మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# కోదాడలో అంతర్జాతీయ ప్రమాణాలతో 'చిన్నారి విద్యాపీఠ్' ప్రారంభం

**విద్యార్థులపై ఒత్తిడి లేని నూతన విద్యా విధానం..**

**తేజా సంస్థల సరికొత్త ముందడుగు!**

**జర్మనీ చదువులను వదిలి కోదాడ పిల్లల కోసం విద్యా సేవలో యువ డైరెక్టర్ హర్షిత్ వర్మ!**

**నూతన విద్యా విధానంతో కూడిన పాఠశాలను అందుబాటులోకి తెచ్చినందుకు యాజమాన్యాన్ని అభినందన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**కోదాడ రూరల్, జూన్ 1 (ప్రజాజ్యోతి):**

స్థానిక కోదాడ పట్టణంలో విద్యార్థులకు నాణ్యమైన, విలువలతో కూడిన అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా నూతనంగా ఏర్పాటు చేసిన "చిన్నారి విద్యాపీఠ్" పాఠశాలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కోదాడ ప్రాంత ప్రజలకు, విద్యార్థులకు ఇంతటి అధునాతన ప్రమాణాలు, నూతన విద్యా విధానంతో కూడిన పాఠశాలను అందుబాటులోకి తెచ్చినందుకు యాజమాన్యాన్ని అభినందించారు. ముఖ్యంగా జర్మనీలో మాస్టర్స్ పూర్తి చేసి, పిహెచ్‌డి చేసే అవకాశం ఉన్నప్పటికీ,తండ్రి మాటపై గౌరవంతో సొంత ప్రాంతానికి తిరిగి వచ్చి, ఇంత చిన్న వయసులో విద్యా సంస్థ బాధ్యతలు స్వీకరించిన యువ డైరెక్టర్ హర్షిత్ వర్మ నిర్ణయం ఎంతో అభినందనీయమని కొనియాడారు.?అనంతరం తేజా విద్యా సంస్థల అధినేత, చిన్నారి విద్యాపీఠ్ వ్యవస్థాపకులు జానకిరామయ్య మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా విద్యా రంగంలో సంపాదించిన అనుభవంతో, సరికొత్త జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ఈ పాఠశాలను తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఇది కేవలం వ్యాపార సంస్థ కాదని, విద్యార్థులలో దాగి ఉన్న అంతర్లీన శక్తులను, సృజనాత్మకతను వెలికితీయడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. నేటి విద్యా వ్యవస్థలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిళ్లను, ఫ్రస్ట్రేషన్‌ను దూరం చేసి, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందిస్తామని స్పష్టం చేశారు. పాఠశాల ప్రత్యేకతలను యువ డైరెక్టర్ హర్షిత్ వర్మ వివరిస్తూ.. ప్రతి తరగతిలో కేవలం 20 మంది విద్యార్థులను మాత్రమే ఉంచి, 1:20 నిష్పత్తిలో ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరిపై వ్యక్తిగత శ్రద్ధ పెట్టేలా ప్రణాళిక చేశామన్నారు. సాంప్రదాయ 45 నిమిషాల సమయాన్ని గంటన్నరకు పెంచామని, ఇక్కడ ఉపాధ్యాయులు క్లాసులు మారకుండా విద్యార్థులే సబ్జెక్టును బట్టి క్లాస్‌రూమ్‌లకు వెళ్లే 'సబ్జెక్ట్ క్లస్టర్ రూమ్స్' విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. విద్యార్థుల ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం రోబోటిక్స్, కంప్యూటర్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ మరియు సోషల్ ల్యాబ్‌లను అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పేటిక కార్పొరేషన్ తొలి చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమా బాబు,జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్వరి రెడ్డి , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, తూణం కృష్ణ, కట్టబోయిన శ్రీనివాస్, రహీం, అసనాబాధ రాజేష్,స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, తేజా విద్యా సంస్థల ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం: నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు, జూన్ 01(ప్రజాజ్యోతి):అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందురు జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సోమవారం నిడమనూరు మండలం గుంటిపల్లి గ్రామ పంచాయతీలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గృహాలను నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ రూపాని పుష్పలత కృష్ణయ్య,శివమారయ్య, నర్సింగ్ విజయ్ కుమార్,ఉప సర్పంచ్,మేరెడ్డి వెంకట్ రమణ,సైదాచారి ,జానీబాషా,మారి మల్లెయ్య, లక్ష్మయ్య గౌడ్,యేసు, పద్మనాభం,వార్డు సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా ప్రభుత్వంలో పేదల స్వంతింటి కల సాకారం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి**

**- పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి**

ప్రజా ప్రభుత్వంలో పేదల స్వంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డిలు అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు కొత్తతండ గ్రామంలో వారు వేర్వేరుగా ఇందిరమ్మ ఇంళ్ళను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో మండలంలోని అర్హులైన ప్రతీ లబ్దిదారునికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేస్తామన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని చెప్పి మాట తప్పారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా నేడు ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతుందన్నారు. మొదటి విడతలో ఇండ్లు రాని వారికి రెండవ విడతలో ప్రభుత్వం అందజేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో గృహ నిర్మాణశాఖ ఏఈ సాయి, సర్పంచ్ లు బాణోతు శ్రీను నాయక్, మల్లికార్జున్, బద్దం ప్రశాంత్ రెడ్డి, గుగులోతు బాలు నాయక్, చంటీ నాయక్, సైదులు నాయక్, బద్దం ప్రశాంత్ రెడ్డి, బాలాజీ నాయక పాల్గొన్నారు.

# నానమ్మ హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించారు

**-మానవ హక్కుల కమిషన్‌కు మనవడి ఫిర్యాదు**

తన నానమ్మను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా మంథిని మండలం పోతారం గ్రామానికి చెందిన జనగరి మొండి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం తన నానమ్మ జునగారి పార్వతికి చెందిన ఎకరం భూమిని కాజేయాలనే ఉద్దేశంతో కుటుంబ సభ్యులే కుట్ర పన్నారని ఆరోపించారు. ఆస్తి వివాదానికి సంబంధించి కోర్టులో వాస్తవాలు వెల్లడించే అవకాశం ఉండటంతో 2025 ఆగస్టు 17న పార్వతిని హత్య చేసి, అనంతరం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించారని ఆరోపించారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. కేసు దర్యాప్తును తప్పుదారి పట్టించారంటూ ఎస్ఐ రమేష్, ఆసుపత్రికి చెందిన శంకర్, జాగిరి సదానందం పేర్లను కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు. అలాగే బోగిరి భాస్కర్ భార్య స్వరూప, బోగిరి వెంకన్న భార్య స్వప్న, బోగిరి రాజమ్మ, దాసరి వెంకటస్వామి తదితరులను అనుమానితులుగా పేర్కొన్నారు. తమకు వారి నుంచి ప్రాణహాని ఉందని, తక్షణ రక్షణ కల్పించడంతో పాటు ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను జనగరి మొండి కోరారు.

# ప్రజలకు భద్రత కల్పించడంలో, నేరాలను అదుపు చేయడంలో పోలీసుల కృషి అభినందనీయం....మంత్రి

**-హుజూర్నగర్ సర్కిల్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

హుజూర్ నగర్ జూన్ 01 (ప్రజా జ్యోతి)

ప్రజలకు భద్రత కల్పించడంలో, నేరాలను అదుపు చేయడంలో పోలీసుల కృషి అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి. అన్నారు. నేరాలను నిరోధించడం లో భాగంగా సర్కిల్ పరిధిలో ఉన్న హుజూర్నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు, మఠంపల్లి మండలాల పరిధిలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులు 50 లక్షల రూపాయలతో 372 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం




జరిగింది. ఈ సీసీ కెమెరాలు హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేశారు. వీటిని ఏర్పాటు చేయడంలో జిల్లా ఎస్పీ నరసింహ ప్రత్యేక పర్యవేక్షణలో హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, ఐదు మండలాల ఎస్ఐలు అనుక్షణం పనిచేసి సీసీ కెమెరాలు ఏర్పాటులో కృషి చేశారు. 50 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన 372 సీసీ కెమెరాల కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను సోమవారం రోజున హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ నందు జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమాత్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు జిల్లా ఎస్పీ నర్సింహ ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు భద్రత కల్పించడం రక్షణ కల్పించడం లో భాగంగా పోలీస్ శాఖ తీసుకున్న ప్రత్యేక కార్యాచరణను ముందుగా అభినందిస్తున్నాను. జిల్లా ప్రజలకు మెరుగైన భద్రత రచన కల్పిస్తూ నేరాలు నిరోధించడంలో భాగంగా జిల్లా పోలీస్ చేస్తున్న కృషి అభినందనీయం, అలాగే హుజూర్నగర్ నియోజకవర్గ ఐదు పోలీస్ స్టేషన్ ల పరిధిలో అత్యాధునికమైన సాంకేతికతతో కూడిన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి ప్రారంభానికి నన్ను భాగస్వామ్యం చేయడం సంతోషకరమని అన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో నేరాలు నిరోధించడం లో, తప్పు చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు పూర్తి స్వేచ్ఛనిచ్చామని అన్నారు. రోజురోజుకు సమాజంలో నమోదైతున్న కేసులు, సమస్యలకు



దీటుగా సవాలుగా పోలీసు శాఖలో అనేక మార్పులు వచ్చాయి, సాంకేతికత సద్వినియోగం చేసుకోవడంలో మన పోలీసు ముందున్నారు, విశ్రాంతి లేకుండా ప్రజల రక్షణలో అనుక్షణం పోలీసులు పని చేస్తున్నారు అన్నారు. సమాజంలో శాంతిభద్రతలు, ప్రజలకు, ప్రజల ఆస్తులకు పటిష్ట రక్షణ ఉంటుందో ఆ రాష్ట్ర, ఆ దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. పోలీసులను వాడుకుని కొంత మంది రాజకీయనాయకులు ఎదిగారు అనేది నా రాజకీయ అనుభవంలో గమనించాను అని మంత్రి తెలిపినారు. హుజూర్నగర్ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఎస్పీ ఆదేశించారు.

ఎస్పీ నరసింహ మాట్లాడుతూ సాంకేతికతను సద్వినియోగం చేసుకుని పారదర్శకమైన సేవలు అందించడం లక్ష్యంగా హుజూర్నగర నియోజకవర్గ పరిధిలో ఉన్న హుజూర్ నగర్, మఠంపల్లి, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు పోలీస్ స్టేషన్ ల పరిధిలో 50 లక్షల వ్యయంతో 372 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాము, ప్రజలకు భరోసా కల్పించాలి, భద్రత, రక్షణ కల్పించడంలో పోలీసు శాఖ పటిష్టంగా పని చేయాలని మంత్రి ఆదేశాల మేరకు సిబ్బంది సమాయత్తం చేశామని అన్నారు. ఇంటర్నెట్ సాంకేతికత ద్వారా సీసీ కెమెరాలు జిల్లా పోలీస్ కార్యాలయానికి అనుసంధానం చేస్తున్నారని రాష్ట్ర టెక్నికల్ విభాగాన్ని కూడా అనుసంధానం చేయడం జరిగిందని 24 గంటలు వీటిని పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అన్నారు.కార్యక్రమంలో హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్, వ్యవసాయం కమిటీ చైర్మన్ రాధా దేశ్ ముఖ్, ఆర్డీవో శ్రీనివాస్, మంజు నాయక్, డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, సీఐ చరమందరాజు, ఎస్సైలు నరేష్, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్, సైదిరెడ్డి, కోటేష్, స్థానిక ప్రజాప్రతినిధులు పౌరులు పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారులే గ్రామాల అభివృద్ధికి పునాది.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**గరిడేపల్లి,జూన్ 01(ప్రజా జ్యోతి):**

గ్రామాల అభివృద్ధికి పటిష్టమైన రహదారులే ప్రధాన ఆధారమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలో రూ.7.70 కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్లను సోమవారం ప్రారంభించారు కల్మలచెరువు--బొత్తలపాలెం,కల్మలచెరువు--చెవ్వారిగూడెం మీదుగా దిర్శించర్ల వరకు నిర్మించిన రహదారులు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరం గా మారనున్నాయని తెలిపారు.పల్లెల అభివృద్ధికి లింక్ రోడ్లు కీలకమని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను మెరుగైన రహదారులతో అనుసంధానం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. రానున్న కాలంలో మరిన్ని రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరే కృష్ణారెడ్డి,బచ్చలకూరి కృష్ణ,సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్,జుట్టుకొండ సత్యనారాయణ,కల్మలచెరువు గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను,తహసిల్దార్ స్రవంతి,ఆర్ఐ ప్రవీణ్,పిఆర్ఏఈ కళ్యాణ్,హుజూర్నగర్ సిఐ చరమందరాజు,గరిడేపల్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ కల్మలచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండలంలో ని మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

